# ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

బుధవారం 7, జనవరి 2026




## ఆదివాసీల ధర్నా..

**తాండూర్, జనవరి 6, ప్రభాతవార్త :**

తాండూర్ తహసిల్దార్ కార్యాలయం ముందు తుడుం దెబ్బ ఆధ్వర్యంలో మంగళవారం నాయకులు, ఆదివాసీలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్ మాట్లాడుతూ కిష్టంపేట గ్రామ పంచాయతి శివారులో సర్వే 21 నెంబర్లో గల ఏజెన్సీ భూమిని కొందరు భూ కబ్జాదారులు ఆక్రమించుకొని సిమెంట్ పోల్స్ వేశారన్నారు. 8 ఎకరాల ఏజెన్సీ భూమి ఆక్రమణ గురై 5 ఎకరాలు మిగిలిందని, ఇందులో 3 ఎకరాలు భూమిని కొందరు వ్యక్తులు ఆక్రమించుకోవడానికి ఫెన్సింగ్ వేశారన్నారు. కలెక్టర్, మిగతా 2లో..

## ఓటరు జాబితాపై..
# అభ్యంతరాలు అందించాలి

★ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:**

మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా వార్డుల వారిగా ఓటరు జాబితాపై ఈ నెల 9వ తేదీ లోగా అభ్యంతరాలు అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి మున్సిపల్ ఎన్నికలలో భాగంగా పలు అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపాలిటీలకు సంబంధించిన ముసాయిదా ఓటరు జాబితా ప్రకటించడం జరిగిందని, జాబితాలో పొందుపరిచిన వివరాలను ప్రతి ఓటరు పరిశీలించుకోవాలని తెలిపారు. జాబితాలో పేర్లపై ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈ నెల 9 వ తేదీలోగా వ్రాతపూర్వకంగా సమర్పించాలని తెలిపారు. ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో 13905 మంది ఓటర్లు ఉండగా 24 పోలింగ్ కేంద్రాలు, కాగజ్ నగర్ మున్సిపాలిటీలో 51025 మంది ఓటర్లు ఉండగా 83 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఏ వార్డులో ఉన్న ఓటరు అదే వార్డులో ఉండేలా వార్డు అధికారులు, బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో సమాచారం సేకరించడం జరుగుతుందని, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ఈ నెల 10వ తేదీన తుది ఓటరు జాబితాను ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీల మిగతా 2లో..



## అరెస్టులతో రైతు పోరు
# ఆపలేరు..

✦ మాజీ మంత్రి జోగు రామన్న

**ఆదిలాబాద్, జనవరి 06, ప్రభాతవార్త:**

అన్నదాతలు పండించిన పంటల కొనుగోళ్లలో నిబంధనలను తొలగించాలని, పండిన ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేయడంతో పాటు రైతుల ఇక్కట్లను దూరం చేయాలని మాజీ మంత్రి జోగురామన్న డిమాండ్ చేశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపడుతున్న పోరుబాటలో భాగంగా మంగళవారం ఆదిలాబాద్ మిగతా 2లో..



# ముసాయిదా ఓటరు జాబితాలో పొరపాట్ల సవరణకు చర్యలు

✧ మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



**నస్పూర్, జనవరి 6, ప్రభాతవార్త**

మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ముసాయిదా ఓటరు జాబితాలో పొరపాట్ల సవరణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, డిప్యూటీ ట్రైనింగ్ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి మున్సిపల్ కమిషనర్లు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాలపై ఏవైనా అభ్యంతరాలు, పొరపాట్లు ఉన్నట్లయితే మున్సిపల్ కమిషనర్‌కు రాతపూర్వకంగా అందించినట్లయితే సవరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితా ప్రకారం జిల్లాలోని మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్‌లో మిగతా 2లో..

## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

✶ 36 గ్రాముల డ్రై గంజాయి స్వాధీనం

✶ బెల్లంపల్లి టూ టౌన్ ఎస్.ఐ కిరణ్ కుమార్



2లో..

– బెల్లంపల్లి, జనవరి 06, ప్రభాతవార్త

# అరెస్టులతో రైతు పోరు ఆపలేరు..

(మొదటిపేజీ తరువాయి)

పట్టణ బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో వేకువజామునే మాజీ మంత్రి జోగురామన్న సారథ్యంలో బిఆర్ఎస్ శ్రేణులు ఆర్టీసీ బస్ డిపో ఎదుట బైటాయించాయి. పెద్ద ఎత్తున నిరసన నినాదాలు చేస్తూ బస్సులు బయటకు రాకుండా అడ్డుకున్నారు. దీంతో డిపోలోనే బస్సులు ఉండిపోయాయి. డిఎస్పి జీవన్ రెడ్డితో పాటు పోలీసులు అక్కడికి చేరుకొని ఆందోళనకారులను సముదాయించే ప్రయత్నం చేయగా మాజీ మంత్రి నిరసనను విరమించేందుకు ఒప్పుకోకపోవడంతో ఆయనను బలవంతంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ జోగుప్రేమేందర్‌తో పాటు పలువురు నేతలను వాహనాల్లో స్టేషన్‌కు తరలించారు. ఇదే క్రమంలో డిపో ఎదుట కార్యకర్తలకు పోలీసులకు మధ్య తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. అనంతరం పట్టణ ప్రధాన వీధుల గుండా బీఆర్ఎస్ నేతలు బైక్ ర్యాలీలు చేపట్టి దుకాణాలను బంద్ చేయించారు. బంద్‌కు ఛాంబర్ ఆఫ్ కామర్స్ అసోసియేషన్‌తో పాటు వ్యాపార సంస్థలు మద్దతు తెలపడంతో దుకాణాదారులు స్వచ్ఛందంగా మూసివేశారు. పట్టణంలోని వినాయక్ చౌక్, అశోక్ రోడ్, గాంధీ చౌక్, అంబేద్కర్ చౌక్, పంజాబ్ చౌక్ మీదుగా బీఆర్ఎస్ యువ నాయకుడు జోగు మహేందర్ నేతృత్వంలో బైక్ ర్యాలీలు చేపట్టి నేతలు నిరసన వ్యక్తం చేశారు. రైతాంగం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలిలో పాల్గొన్నారు. బంద్ నేపథ్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టారు. ఈ మేరకు మాజీ మంత్రి జోగురామన్న మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలైన నాఫెడ్, మార్క్ ఫెడ్ కొనుగోళ్లు చేయక రైతులు పడరాని పాట్లు పడుతుంటే ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వాలు కనీసం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. రంగు మారిన సోయా పంటను వెంటనే కొనుగోలు చేయాలని, లేనిపక్షంలో మరిన్ని ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి నిబంధనల సడలింపు చేయాల్సిన స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేల నుండి కనీస స్పందన లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. విదేశాల దిగుమతులకు 11 సుంకం ఎత్తివేయడంతో రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. కేవలం 133 కోట్ల రూపాయలతో పంటలను కొనుగోలు చేయవచ్చని. అయినా చలనం లేని ప్రభుత్వం ముందుకు రాకపోవడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ బిజెపిలు రైతులు వ్యతిరేకించడం సమంజసం కాదని నేడు కిసాన్ కాపాస్ యాప్, యూరియా యాప్, వంటి నిబంధనలతో రైతాంగాన్ని ఇబ్బందుల్లో నెటుతుంది అన్నారు. బిజెపి ఎమ్మెల్యేలు 8 మంది ఉన్న అలాగే బీజేపీ ఫ్లోర్ లీడర్ ఉన్నప్పటికీని అసెంబ్లీలో రైతు సమస్యలను పరిష్కరించేందుకు నిరసన తెలుపకపోవడం సిగ్గుచేటు అన్నారు. అదేవిధంగా బీఆర్ఎస్ యువ నేత జోగు మహేందర్ మాట్లాడుతూ రైతుల సమస్యలపై బీఆర్ఎస్ పిలుపునిచ్చిన పట్టణ బంద్‌కు వ్యాపార, వర్తకులు సహకరించి స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేశారని తెలిపారు. సోయా పంటను పూర్తిగా కొనుగోలు చేయని పక్షంలో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే జిల్లలో దాదాపు ముప్పై మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, వారి ఇక్కట్లను ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని పేర్కొన్నారు. రైతుకు న్యాయం జరిగేంత వరకు పోరాటం ఆగదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాసం నర్సింగరావు, పట్టణ అధ్యక్షులు అజయ్, ఇజ్జగిరి నారాయణ, మెట్టు ప్రహ్లాద్, యూనిస్ అబ్బనీ, గంద్రత్ రమేష్, సాజిత్ ఉద్దీన్, లింగారెడ్డి, సేవ్వా జగదీష్, ఘంద్రత్ రమేష్, కొండ గణేష్, దమ్మపాల్, అడప తిరుపతి, బుట్టి శివ, బట్టు సతీష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ప్రభుత్వానికి వారధి దినపత్రికలు

**జైపూర్, జనవరి 6,ప్రభాత వార్త:**

ప్రజలకు ప్రభుత్వానికి వారధి గా దిన పత్రిక లు పని చేస్తాయని జైపూర్ ఏ.సి.పి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం వార్త దీనపత్రిక క్యాలెండర్ ను రిపోర్టర్ సుభాష్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సెల్ ఫోన్, డిజిటల్ మాయ లో పడిన యువత పేపర్ రీడింగ్ కు దూరం అయ్యారని అన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకొంటూ, ప్రతి రోజు దిన పత్రికలను చదువు తూ నాలాడ్జ పెంచుకోవాలని కోరారు. దిన పత్రిక లను చదవడం దిన చర్య లో భాగం చేసుకోవడం వలన ప్రభుత్వ కొలువు లు సాధించడం సులభ తరవుతుందని ఉద్యోగ సాధనకు సిద్దమైయ్యే వారికి సూచన చేశారు. ఈ కార్యక్రమం లో సి.ఐ నవీన్ కుమార్, ఎస్.ఐ శ్రీధర్‌లు పాల్గొన్నారు.




# మార్వాడి యువమంచ్ రక్తదాన శిబిరానికి స్పందన

**కాగజ్‌నగర్ రూరల్, జనవరి 6, ప్రభాతవార్త**

కాగజ్‌నగర్ పట్టణంలోని అగ్రసేన్ భవన్లో మార్వాడి యువముంచ్ ఆధ్వర్యంలో అధ్యక్షులు అరుణ్ లోయ మంగళవారం నిర్వహించిన రక్తదాన, షుగర్, బిపి పరీక్షల శిబిరానికి కాగజ్‌నగర్ డీఎస్పీ వహీదుద్దీన్, బీజేపీ జిల్లా సీనియర్ నాయకులు డా.కొత్తపల్లి శ్రీనివాస్, తహసీల్దార్ మధుకర్,పట్టణ సిఐ ప్రేమ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై ఏర్పాటు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో రక్తదానం అంతకంటే మిన్నయైన దానం మరొకటి లేదని ఒకరు ఇచ్చే రక్తం మరొకరి ప్రాణాన్ని కాపాడుతుందని ముఖ్యంగా అత్యవసర సమయాల్లో రక్తం దొరకక ఇబ్బంది పడే పేద రోగులకు ఇటువంటి శిబిరాలు ఎంతో మేలు చేస్తాయని ఎలాంటి అపోహలు వద్దని రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యం క్షీణిస్తుందనేది అపోహ మాత్రమేనని ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని యువత ఇటువంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల సమాజం పట్ల బాధ్యత పెరుగుతుందని అన్నారు, రక్తదానం వల్ల మాత్రమే ప్రాణాలు కాపాడవచ్చని, ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ ఏడాదికి నాలుగు సార్లు రక్తదానం చేయవచ్చని హితవు పలికారు. రక్తదానం చేయడం వల్ల ఎటువంటి అనారోగ్య సమస్యలు రావని స్పష్టం చేశారు. రక్తదానం చేయడమంటే ఆపదలో ఉన్న సాటిమనిషికి పునర్జన్మ ప్రసాదించడమేనన్నారు. మార్వాడి యువమంచ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమని వారు అన్నారు. అనంతరం డీఎస్పీ వహిదుద్దీన్, తహసీల్దార్ మధుకర్‌లు బీసి,షుగర్ పరీక్షలు చేయించుకున్నారు. శిబిరంలో కాగజ్‌నగర్ తహసీల్దార్ మధుకర్ రక్తదానం చేశారు. 50కి మందికి పైగా రక్తదానం చేశారని ఇందులో 12 మంది మహిళలు రక్తదానం చేశారని అధ్యక్షులు అరుణ్‌లోయ తెలిపారు. అదే విధంగా 200కు మందికి పైగా బీపి, షుగర్ పరీక్షలు చేసినట్లు తెలిపారు. ఈ శిభిరంలో రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచిన వారికి ప్రశంసా పత్రం అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గిరిదాలాల్ ముందాడ,మార్వాడి యువమంచ్ ప్రధాన కార్యదర్శి అభిషేక్ అసావా, కోశాధికారి శుభం లోయ, కన్వీనర్లు మురళి జవర్, కపిల్ సోని,ధినేస్ జవర్,సురేష్ లోయా,రమేష్ బజాజ్,మహవీర్ లోయా,శంకర్‌లాల్ ఫోఫాలియా, శివ గౌడ్,పవన్ ముంద,జుగల్ కిషోర్ లోయా,ప్రయాగ్ తివారీ,సంతోష్ ఠాకూర్,విక్కీ చజ్జెడ్,వివేక్ బజాజ్,మంగీలాల్,బోరానా,కిషన్ జాజు,మురళీకృష్ణ, కె ఝువార్‌సునీతా బజాజ్ పాల్గొన్నారు.




రక్తదానం చేస్తున్న తహసీల్దార్ మధుకర్

# ఆదివాసీల ధర్నా..

(మొదటిపేజీ తరువాయి)

ఐటిడిఎ పిఓ, స్థానిక తహసిల్దార్ ఏజెన్సీ భూమిని కాపాడాలని ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆరోపించారు. భూ ఆక్రమణలను అరికట్టి, 1/17 చట్టం, పిసాచట్ట ప్రకారం ఏజెన్సీ భూముల సమస్యను పరిష్కరించి ఆదివాసీలకు న్యాయం కోరారు. తహసిల్దార్ జ్యోత్స్న కు తుడుం దెబ్బ నాయకులు ఆదివాసీలు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో తుడుం దెబ్బ నాయకులు భీమయ్య, రఘు, బాపు, ఎలిగిటి రమేష్, రాజయ్య, యాపల సమ్మయ్య,గడ్డం మణికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాపై.. అభ్యంతరాలు అందించాలి

(మొదటిపేజీ తరువాయి)

ప్రతినిధులు, బూత్ స్థాయి ఏజెంట్లు ఓటరు జాబితా పై సహకరించాలని, పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాల ప్రాంతాలపై అభ్యంతరాలు ఉన్నట్లయితే వెంటనే సమర్పించాలని, ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలని తెలిపారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. టి పోల్ యాప్ లో వార్డుల వారీగా ఓటరు జాబితా పరిశీలించుకోవచ్చు అని, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు ఒకే వార్డులో ఉండే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూతు స్థాయి ఏజెంట్లు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపాలిటీల కమిషనర్లు గజానన్, రాజేందర్, పట్టణ ప్రణాళిక అధికారి యశ్వంత్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముసాయిదా ఓటరు జాబితాలో పొరపాట్ల సవరణకు చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

మొత్తం 149 వార్డులకు గాను, 2 లక్షల 94 వేల 641 మంది ఓటర్లు ఉన్నారని, ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 264, లక్షెట్టిపేట మున్సిపాలిటీలో 30, బెల్లంపల్లి మున్సిపాలిటీలో 68, చెన్నూరు మున్సిపాలిటీలో 36, క్యాతనపల్లి మున్సిపాలిటీలో 45 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, పోలింగ్ కేంద్రాల విషయంలో అభ్యంతరాలు ఉన్నట్లయితే వెంటనే తెలియజేయాలని తెలిపారు. డి లిమిటేషన్ ప్రక్రియలో నిర్ధారణ చేసిన హద్దుల ప్రకారమే ముసాయిదా ఓటరు జాబితా రూపొందించడం జరిగిందని, మార్పులు ఏమైనా ఉన్నట్లయితే సరి చేయడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీలు పోలింగ్ కేంద్రాలకు తమ పార్టీల నుండి బూత్ స్థాయి ఏజెంట్లను ఏర్పాటు చేయాలని, తమ పరిధిలో డబల్ ఓట్ల సంబంధిత సమాచారం ఈ ఆర్ ఓ లకి ఇవ్వాలని, డబల్ ఓట్లు ఉన్నట్లయితే ఎ.డి.ఎస్. (ఆబ్సెంట్, షిఫ్ట్, డెత్) జాబితా ద్వారా ద్వారా ఓటు దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అక్టోబర్ 1వ తేదీన ప్రచురించబడిన ఓటరు జాబితా ప్రకారమే ముసాయిదా జాబితా తయారు చేయడం జరిగిందని, ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ముసాయిదా ఓటరు జాబితాపై అందిన దరఖాస్తులను, అభ్యంతరాలను పరిశీలించి ఈ నెల 10వ తేదీన తుది ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని, జాబితా తయారీలో బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లు సమన్వయంతో పని చేసి స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

**బెల్లంపల్లి, జనవరి 06, ప్రభాతవార్త**

గంజాయి అక్రమ రవాణా మరియు విక్రయాలను అరికట్టడంలో భాగంగా బెల్లంపల్లి టూ టౌన్ పోలీసులు మంగళవారం రోజున చేపట్టిన ప్రత్యేక నిఘాలో ఒక వ్యక్తిని అరెస్టు చేసి, అతని వద్ద నుంచి 36 గ్రాముల డ్రై గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. బెల్లంపల్లి టూ టౌన్ ఎస్ఐ సి హెచ్. కిరణ్ కుమార్, వారి పోలీస్ సిబ్బందితో కూడిన బృందం 12:00 గంటల ప్రాంతంలో సర్కిల్ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, బెల్లంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని ఒక వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించారు. అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా కొనురి రామకృష్ణ వద్ద నుంచి 36 గ్రాముల డ్రై గంజాయి ప్యాకెట్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం జరిపిన విచారణలో, మహారాష్ట్రలోని బల్లార్షా రైల్వే స్టేషన్ వద్ద గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి, ఇక్కడ విక్రయిస్తున్నట్లు ఒప్పుకున్నాడు. నిందితుని వద్ద నుంచి గంజాయితో పాటు, ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి టూ టౌన్ ఎస్.ఐ కిరణ్ కుమార్ మాట్లాడుతూ యువత భవిష్యత్తును నాశనం చేసే గంజాయి, డ్రగ్స్ విక్రయాలపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని స్పష్టం చేశారు. ఎవరైనా గంజాయి కొనుగోలు చేసినా, విక్రయించినా చట్టపరమైన తీవ్ర చర్యలు తప్పవని,గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాల కొనుగోలు, అమ్మకాలు లేదా రవాణాకు సంబంధించిన సమాచారం ఏమైనా తెలిస్తే, వెంటనే పోలీసులకు తెలియజేయగలరని, సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని, మాదక ద్రవ్యాల రహిత సమాజం కోసం ప్రజలు పోలీసులకు సహకరించాలని అన్నారు.

# అమ్మకు అక్షరమాల ద్వారా వయోజన విద్యాభివృద్ధి

**- మంచిర్యాల డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ**

**నస్పూర్, జనవరి 6, ప్రభాతవార్త**



ప్రభుత్వం చేపట్టిన అమ్మకు అక్షరమాల కార్యక్రమం ద్వారా వయోజన విద్య అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ అన్నారు. జిల్లాలోని దండేపల్లి మండలం గుడిరేవు గ్రామంలో గల ఉల్లాస్ అక్షరాస్యత కేంద్రాలను జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, మండల ప్రత్యేక అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ మాట్లాడుతూ అక్షరాలు దిద్ది చదువు నేర్చుకోవడానికి వయసుతో సంబంధం లేదని, 15 నుండి 60 సంవత్సరాల లోపు వారందరూ చదువుకోవాలని, అప్పుడే సమాజంలో గౌరవ స్థానం లభిస్తుందని అన్నారు.జిల్లా వయోజన విద్యాధికారి మాట్లాడుతూ ఉల్లాస్ అక్షరాస్యత కేంద్రాలకు నిరక్షరాస్యులు ప్రతి ఒక్కరు రావడమే కాకుండా చదువు నేర్చుకుని 100 రోజుల్లో అక్షరాస్యులుగా తయారు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు జిల్లా అధికార యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు.అనంతరం ఉల్లాస్ అక్షరాస్యత కేంద్రంలో చదువు నేర్చుకుంటున్న మహిళలు తమ అభిప్రాయాలను అధికారులకు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సమన్వయకర్త, ప్రధానోపాధ్యాయుడు బుచ్చన్న, జిల్లా విద్య క్వాలిటీ ఎడ్యుకేషన్ అధికారి సత్యనారాయణమూర్తి, ఎం ఆర్ పి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.




## గురుకుల డిగ్రీ కళాశాలను సందర్శించిన ఎంపీ

**మంచిర్యాల, జనవరి 6, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల డిగ్రీ కళాశాలను పెద్దపల్లి ఎంపీ గ్నడ్డ వంశీకృష్ణ సందర్శించి కళాశాల వసతులు, విద్యాబోధనను పరిశీలించి, కాసేపు విద్యార్థులను తగిన వివరాలు అడిగి తెలుసుకొని ,కళాశాలకు కావాల్సిన ఇతర మౌలిక వసతులను తప్పక కల్పించే విధంగా కృషి చేస్తానని హామీఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.కె పురుషోత్తం పెద్దపల్లి ఎంపీకి ధన్యవాదాలు తెలిపి, శాలువాతో సత్కరించారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. పురుషోత్తం, విద్యార్థులు, కాలేజ్ సిబ్బంది. అలాగే చదువుతోనే పిల్లల ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది అని చెప్తూ,విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా మీ వెంట నేనుంటా అని పెద్దపల్లి ఎంపీ వంశీ క్రిష్ణ హామీ ఇచ్చారని తెలిపారు.

## యోగ పోటీలో బంగారు పథకాలు సాధించిన మంచిర్యాల సభ్యులు

**మంచిర్యాల, జనవరి 6, ప్రభాతవార్త**





కామారెడ్డి యోగ భవన్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి యోగ పోటీలలో మంచిర్యాల జిల్లాకు చెందిన అండర్ 18 విభాగంలో చైత్ర బంగారు పథకం, ఎబో 18 విభాగంలో వైష్ణవి బంగారు పతకం, సాధించి అస్మితా కేలో ఇండియా సౌత్ జోన్‌కి ఎంపికయ్యారు. దీనికిగాను యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మండ శ్రీనివాస్, అధ్యక్షులు అక్కల తిరుపతి వర్మలు అభినందనలు తెలియజేశారు.

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికై ఉద్యమిస్తాం

**- యుఎస్‌పిసి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు జాడి రాజన్న**

**జన్నారం, జనవరి 6, ప్రభాతవార్త**

ఉద్యోగ ఉపాధ్యాయులకు సమస్యల పరిష్కారానికై ఉద్యమిస్తామని యుఎస్‌పిసి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు జాడి రాజన్న అన్నారు. ఉద్యోగులకు రావలసిన నాలుగు డి.ఏలను వెంటనే విడుదల చేయాలని, పెండింగ్‌లో ఉన్న జి.పి.ఎఫ్, సరెండర్ లీవ్ మొదలైన బిల్లులను వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పదవి విరమణ చేసిన ఉద్యోగుల ఉపాధ్యాయులకు రావలసిన బిల్లులను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. పిఆర్‌సి గడుగు పూర్తి అయి రెండు సంవత్సరాలు గడిచిన ప్రభుత్వం పిఆర్‌సి పై ప్రకటన చేయకపోవడం శోచనీయం అన్నారు. వెంటనే మెరుగైన ఫిట్మెంట్‌తో పిఆర్సి ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. కలిసి వచ్చే సంఘాలతో నెల ఆఖరిలోగా ఉద్యమ కార్యచరణ తేదీలను ప్రకటించాలని రాష్ట్ర స్టీరింగ్ కమిటీ హైదరాబాదులో సమావేశమై నిర్ణయించిందన్నారు.






## బీఎస్పీ నస్పూర్ ఎన్నికల ఇంఛార్జిగా వేముల కిరణ్

**- నియామక పత్రాన్ని అందజేసిన జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్**

**నస్పూర్, జనవరి 6, ప్రభాతవార్త**

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నస్పూర్ ఏరియా బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) ఎన్నికల ఇన్‌చార్జిగా నస్పూర్ పట్టణానికి చెందిన వేముల కిరణ్ నియమితులయ్యారు. మంగళవారం నస్పూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీఎస్పీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. రాబోయే మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ నియామకం చేపట్టినట్లు తెలిపారు. నస్పూర్ ఏరియాలో పార్టీ గెలుపునకు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ వేముల కిరణ్ క్రియాశీలకంగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల–జగిత్యాల జోన్ ఇన్‌చార్జి కాదాసి రవీందర్, మంచిర్యాల జిల్లా ఇన్‌చార్జి దాగం శ్రీనివాస్, నాగుల కిరణ్ బాబు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ధ్యానంతో మనిషికి మానసిక ప్రశాంతత

**బెల్లంపల్లి, జనవరి 06, ప్రభాతవార్త**

నిత్యం ఐదు నిమిషాల ధ్యానం మానసిక ప్రశాంతతతో పాటు ఒత్తిడిని దూరం చేస్తుందని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం.విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజున గోలేటి జనరల్ మేనేజర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ లో ఉచిత ధ్యాన శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. హార్ట్ ఫుల్ నెస్ సంస్థ మరియు రామచంద్ర మిషన్ ప్రతినిధులు అధికారులు, ఉద్యోగులకు గంట పాటు ధ్యానం పై అవగాహన కల్పించి సాధన చేయించారు. మూడు రోజుల పాటు ధ్యాన శిక్షణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హార్ట్ ఫుల్ నెస్ సంస్థ ప్రతినిధులు పి.దీపక్, జయలక్ష్మి, రాజనర్సు, ఏరియా ఇంజినీర్ కృష్ణ మూర్తి, ఎస్ఓ టు జిఎం కె.రాజమల్లు, డిజిఎం (ఐఈడీ) ఉజ్వల్ కుమార్ బెహరా, జిఎం కార్యాలయ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.త

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలి: ఎంపిడిఓ

**జైపూర్, జనవరి 06, ప్రభాతవార్త**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంత మయ్యేలా చూడాలని ఎంపీడీవో సత్యనారాయణ కోరారు. పెగడపల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మంగళవారం ఆయన సర్పంచ్ రామగిరి రామన్నతో కలిసి పరిశీలించారు.నిబంధన ప్రకారమే ఇళ్ల నిర్మాణాలు చేసుకోవాలని సూచించారు. ఇల్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.పనులు ఆలస్యం అవుతున్న చోట వేగవంతం చేయాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ పావని తదితరులు వున్నారు.



## సహజ వ్యవసాయం వైపు దృష్టిసారించాలి

**వేమనపల్లి, జనవరి 6, ప్రభాతవార్త**

రసాయన ఎరువులు పిచికారి మందులు వినియోగించకుండా సహజ వ్యవసాయం వైపు దృష్టి సారించాలని మండల వ్యవసాయ అధికారి వీరన్న డిస్ట్రిక్ట్ మాస్టర్ ట్రైనర్ సతీష్ అన్నారు. మంగళవారం దస్నాపూర్ గ్రామపంచాయతీలోని కొత్తపల్లిలో నేషనల్ మిషన్ నేచురల్ ఫార్మింగ్ పై రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయం చేయడంతో భూమి సారం పెరిగి రసాయనిక ఎరువుల వాడకుండా ఖర్చులు తగ్గించుకోవడంతో అధికారులు లాభాలను పొందవచ్చని అన్నారు. బయట రసాయన ఎరువులు ధరలు విపరీతంగా పెరుగుతుండడం ద్వారా రైతులు ఆదయాన్ని నష్టపోతున్నారని సేంద్రీయ వ్యవసాయంలో జీవామృతం గోవుల పేడ, గోవుల మూత్రం ఘనజీవామృతం, వంటి వనరుల భూమి యొక్క సారాన్ని పెంచి వ్యవసాయం చేసి అధిక పంట దిగుబడి పొందవచ్చని ఇప్పటికైనా గ్రామాల్లోనీ రైతులు రసాయనిక ఎరువులు మార్గం తగ్గించి కేంద్రీయ వ్యవసాయం చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో దస్నాపూర్ సర్పంచ్ మడే శ్రీనివాస్, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు చట్టాలపై అవగాహన

**తిర్యాని, జనవరి 06, ప్రభాతవార్త:**

తిర్యాని మండలంలోని టిడబ్ల్యుఆర్‌జెసి, గంభీరావుపేట ప్రాథమికోన్నత పాఠశాలలతో పాటు గంభీరావుపేట అంగన్వాడీ కేంద్రంలోని విద్యార్థులకు మంగళవారం భరోసా ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భరోసా టీం ఇంచార్జి మహిళా ఎస్సై తిరుమల మాట్లాడుతూ జిల్లా ఎస్పీ నితికా పంత్ ఆదేశాల మేరకు ఏఎస్పీ చిత్తరంజన్ పర్యవేక్షణలో బాలబాలికలకు భరోసా ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. బాలబాలికలకు భరోసా సెంటర్లు ఏ విధంగా సహాయ పడుతాయో ఆమే వివరించారు.



విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అత్యాచార బాధితులకు భరోసా సెంటర్ అండగా ఉంటుందన్నారు, భరోసా సెంటర్లో బాధితులకు లభించే సేవల గురించి వివరించారు. అనంతరం భరోసా లీగల్ కౌన్సిలర్ మాట్లాడుతూ బాలికలకు సేఫ్ టచ్, అన్ సేఫ్ టచ్, ఫోక్సో చట్టం గురించి అలాగే పోక్సో చట్టం ప్రకారం అమలులో ఉన్న శిక్షల గురించి, బాల్య వివాహ నిరోధక చట్టం గురించి అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు, విద్య ద్వారానే సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చున్నారు. బాలికలకు సెల్ఫ్ కాన్ఫిడెన్స్‌తో ఎలా ముందుకు వెళ్లాలో తెలియజేశారు. ప్రస్తుత సమాజంలో ఉన్న పరిస్థితులను గురించి అలాగే మొబైల్ ఫోన్స్ ద్వారా ఉండే లాభాలు, నష్టాల గురించి వివరించారు. ముఖ్యంగా సామాజిక మాధ్యమాల అయినా ఫేస్‌బుక్, వాట్సప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి వాటిని వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు, జిల్లాలోని మహిళలకు రక్షణ కల్పించడం కోసమే షీటీం, భరోసా సెంటర్లు పనిచేస్తున్నాయని, అలాగే ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని పేర్కొన్నారు. భరోసా నెంబర్ (8712670561) గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, భరోసా టీం, తదితరులు పాల్గోన్నారు.

## పక్షుల పట్ల కరుణా భావాన్ని పెంపొందించిన ఎథిక్ అకాడమీ

**మంచిర్యాల, జనవరి 6, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జన్మభూమి నగర్‌లోని ఎథిక్ అకాడమీ పాఠశాలలో జాతీయ పక్షి దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రీ ప్రైమరీ విద్యార్థులతో అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు వివిధ రకాల పక్షులు, వాటి నివాసాలు మరియు సంరక్షణ ప్రాధాన్యతపై వివరించారు. ఇందులో భాగంగా భాగంగా విద్యార్థులు పక్షుల ఆహార పాత్రలను తయారు చేసి వాటిని తమ ఇళ్లకు తీసుకెళ్లారు. అలాగే పాఠశాల ప్రాంగణంలో పక్షి ఆకారంలో రంగోలి రూపొందించి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ చరణ్ రెడ్డి మాట్లాడుతూ, చిన్న వయసులోనే జీవజాలం పట్ల కరుణా భావాన్ని పెంపొందించడం అవసరమని, చిన్నారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## ఎల్కపల్లిలో గ్రామపంచాయతీ నర్సరీ ప్రారంభం

**పెంచికల్‌పేట్, జనవరి 6, ప్రభాతవార్త**

గ్రామాన్ని హరితంగా మార్చాలనే సంకల్పంతో ఎల్కపల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మంగళవారం సర్పంచ్ భక్తు రాంచందర్ నర్సరీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మొక్కల పెంపకంలో భాగంగా నర్సరీని ఏర్పాటు చేయడం జరిగిందాని. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనిల్, ఏపీఓ సతీష్, సతీష్, కార్యదర్శి చంద్రశేఖర్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.




ప్రజా బాట కార్యక్రమం చేస్తున్న విద్యుత్ శాఖ అధికారులు

## విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తాం

### - విద్యుత్ శాఖ డిప్యూటీ అధికారి సుబ్బా రెడ్డి

**ఉట్నూర్, జనవరి 6, ప్రభాతవార్త :**

మండలంలోని లింగోజితండా గ్రామపంచాయతి లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమం ను నిర్వహించారు. మంగళవారం విద్యుత్ శాఖ అధికారి సుబ్బా రెడ్డి మాట్లాడుతూ లింగోజితండా గ్రామపంచాయతి లో ఎక్కడ విద్యుత్ సమస్యలు లేకుండా సమస్యలను పరిష్కారం చేస్తామన్నారు. ఈ గ్రామపంచాయతి ఉప సర్పంచ్ హరి నాయక్ జాదవ్, మానక్కు పటేల్, తిరుపతి, సత్యన్నా, గోవింద్ రావు తదితరులు ఉన్నారు.

## మంచిర్యాల జిల్లా ప్రీమియర్ లీగ్ కబడ్డీ ఛాంపియన్ షిప్ పోటీలు

**మంచిర్యాల, జనవరి 6, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో 133వ వివేకనంద జయంతి సందర్భంగా మంచిర్యాల జిల్లా ప్రీమియర్ లీగ్ కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలు రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 11,12 తేదీలలో లక్షెట్టిపేట్ పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో ఈ యొక్క పోటీలు జరుగుతాయని, ఆసక్తిగల క్రీడాకారులు తమ యొక్క ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో తీసుకొని బుధవారం రోజున మంచిర్యాల బాలుర పాఠశాల మైదానంలో ప్రాబుల్స్ ఎంపిక పోటీలు జరుగుతాయని, ఎంపికైన వారికి కబడ్డీ కిట్, మొదటి బహుమతి 15,000 రెండో బహుమతి 10,000 సీఎం కప్పు ఛాంపియన్షిప్ పోటీలకు జిల్లా జట్టును ఎంపిక చేసి సీఎం కప్పుకు జిల్లా జట్టు ప్రాతినిధ్యం వహిస్తుందని, కావున కబడ్డీ క్రీడాకారులు అందరూ సెలక్షన్ ప్రబబుల్స్‌కు రాగలరని జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి కే కార్తీక్, ప్రెసిడెంట్ ఈ రామచందర్, అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు తెలిపారు. సంప్రదించవలసిన ఫోన్ నెబర్స్ 9963719719, 9912029691.

## లంబాడి సర్పంచ్‌లకు సన్మానం

**ఉట్నూర్, జనవరి 6, ప్రభాతవార్త :**

మండలంలోని పెర్కగూడ గ్రామం లోని జేసీన్ ఫంక్షన్ హాల్ లో నూతనంగా ఎన్నుకోబడిన లంబాడి సర్పంచ్, ఉప సర్పంచ్ లను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన లంబాడా జేఏసీ నాయకులు. మంగళవారం మాజీ జడ్పీచైర్మన్ జనార్దన్ రాథోడ్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడ్డ సర్పంచ్, ఉప సర్పంచ్ లు గ్రామపంచాయతి లను అభివృద్ధి చేసుకోవాలన్నారు. సర్పంచ్ లు ప్రతి ఒక్కరిని కలుపుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమం లో లంబాడజేఏసీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ జగన్, బానోత్ రామారావు, ఉప అధ్యక్షులు ఆడే సురేష్, నేతావత్ రాందాస్, శేషరావు, శ్యామ్ నాయక్ అజ్మీరా, భరత్ చవాన్, చారులత, చంద్రకాంత్, గంగారాం తదితరులు పాల్గొన్నారు.


సహకార సంఘం బ్యాంక్ వడ్డీ పథకాలపై రైతులకు వివరిస్తున్న మేనేజర్, సిబ్బంది

## యువత జరభద్రం లఘు చిత్రం పోస్టర్లు ఆవిష్కరించిన డిసిపి భాస్కర్

**మంచిర్యాల జనవరి 6, ప్రభాతవార్త**

సమాజంలో యువత చెడు వ్యస సనాలకు బానిసై తమ జీవితాలను ఏ విధంగా నాశనం చేసుకుంటున్నారో అద్దం పట్టే ఖ౹యువత జరభద్రం౹౹ అనే లఘు చిత్రాన్ని మంగళవారం మంచిర్యాల డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎ.భాస్కర్ తన చాంబర్లో రాష్ట్రపతి అవార్డు గ్రహీత లఘు చిత్రం సందేశం మార్గదర్శకులు గుండేటి యోగేశ్వర్, తన ప్రియతమ ఉత్తమ ఎన్‌సిసి క్యాడెట్ నార్ల మహేందర్ దర్శకత్వంలో యువత చదువును నిరక్ష్యం చేస్తూ తప్పుడు స్నేహాలతో చేడు వ్యాసనలకు అలవాటు పడితే వారి భవిష్యత్తు ఎలా చెడి పోతుందో తెలిపే గంజాయి మద్యం, మాదకద్రవ్యాలు లాంటి మత్తు పదార్థాలకు యువత బానిస కావద్దు అని తమ లఘుచిత్రం ద్వారా వివరించారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ చిత్రం రూపొందించిన నార్ల మహేందర్ ను, ప్రోత్సహించిన యోగేశ్వర్, నటులు ఆకాష్, అనిల్, సాగర్, బృందాన్ని అభినందించారు. ఈ చిత్రాన్ని టీ బ్రేక్ యూట్యూబ్ ఛానల్లో వీక్షించవచ్చుని తెలిపారు.


ఉమ్మడి జిల్లా సర్పంచ్‌లను శాలువాలతో సన్మానిస్తున్న జేఏసీ నాయకులు

## సహకార సంఘం బ్యాంక్ వడ్డీ పథకాలపై రైతులకు అవగాహన

**తాండూర్, జనవరి 6, ప్రభాతవార్త :**

మండలంలోని కొత్తపల్లి గ్రామంలో మంగళవారం సహకార సంఘం బ్యాంక్ పథకాలు గురించి బ్యాంక్ మేనేజర్ సృజన, సిబ్బంది ఇంటింటికి వెళ్లి రైతులకు అవగాహన కల్పించారు. మేనేజర్ మాట్లాడుతూ సహకారం బ్యాంకులో డిపాజిట్లు చేస్తే వాణిజ్య బ్యాంకుల కన్నా అధిక వడ్డీ వస్తుందన్నారు. బ్యాంక్ ఖాతాల నిర్వహణ, బ్యాంకింగ్ ఆన్లైన్ సర్వీసులు, వ్యవసాయ, చిన్న, మధ్యతరహా వ్యాపార, గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో గృహ, విద్యా, వాహన, మహిళ సంఘాల రుణాలు గురించి వివరించారు. కార్యక్రమంలో బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ పావని, సిబ్బంది నరేష్ పాల్గొన్నారు.


డీసీపీ చేతుల మీదుగా పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం



## పారిశుద్ధ్య పనులు చేయించిన సర్పంచ్

**వేమనపల్లి, జనవరి 6, ప్రభాతవార్త**

నీల్వాయి గ్రామపంచాయతీలో మంగళవారం గ్రామ సర్పంచ్ చెన్నూరు సమ్మయ్య పారిశుద్ధ్య పనులు చేయించారు. గత కొంతకాలంగా పేరుకుపోయిన డ్రైనేజీ క్లీనింగ్, కాలువ పూడికలు అభివృద్ధి పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీల్వాయి గ్రామ ప్రజలు తమ పరిధిలో ఎలాంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకురావాలని తీసుకువచ్చిన వెంటనే తన వంతు కృషిచేసి సమస్య పరిష్కరిస్తానని సర్పంచ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ సాబీర్ అలీ, గ్రామస్తులు పాల్గొన్నారు.




ప్రజా బాట గోడ ప్రతులను విడుదల చేస్తున్న అధికారులు

## విద్యుత్ అధికారుల ప్రజాబాట

**తిర్యాని, జనవరి 06, ప్రభాతవార్త**

తిర్యాని మండల కేంద్రంలో మంగళవారం ఆసిఫాబాద్ విద్యుత్ శాఖ ఎస్ఈ జాడే ఉత్తమ్ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ అధికారులు ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక కొమురం భీం చౌరస్తాలో ప్రజా బాట గోడ ప్రతులను విడుదల చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజలకు విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. రైతులకు ప్రభుత్వం 24 గంటల ఉచిత కరెంట్ అందిస్తుందని పేర్కొన్నారు. ప్రజలకు విద్యుత్ సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. రైతులకు, ప్రజలకు విద్యుత్ భద్రత విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈ రవీందర్,తిర్యాని సర్పంచ్ రాజేశ్, విద్యుత్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

### - దుప్పట్ల పంపిణీ పంపిణి చేసిన ఎస్సై

**కెరమెరి, జనవరి 6, ప్రభాతవార్త:**

సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ఎన్ మధుకర్ అన్నారు, మండలంలోని గొరియాగూడ కోలాంగుడ గ్రామాలలో ప్రజలకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజనులకు 25( బ్లాంకెట్స్ )పంపిణీ చేశారు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే హానికర ప్రభావాలు, బాల్య వివాహాల అపాయం, సైబర్ క్రైమ్స్ నివారణ, మహిళల రక్షణ, ట్రాఫిక్ నిబంధనలు మరియు ఇతర సామాజిక సమస్యలపై గ్రామస్తులకు స్పష్టమైన అవగాహన కల్పించారు. ఎవరైనా మాదకద్రవ్యాలు వినియోగించిన సరఫరా చేసిన వెంటనే డయాల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.



దుప్పట్లు పంపిణి చేస్తున్న ఎస్సై మధుకర్

# విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట - ఆరోగ్య పాఠశాల

### - ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, జనవరి 06, ప్రభాతవార్త:**

విద్యార్థుల శారీరక, మానసిక వికాసమే ప్రధాన లక్ష యంగా జిల్లాలో ఆరోగ్య పాఠశాల కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆరోగ్య పాఠశాల, రోడ్డు భద్రత కార్యక్రమాలపై సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థలలో ప్రవేశ పరీక్షలకు సంబంధించిన పోస్టర్లు, ప్లెక్సీలను కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు ఆరోగ్యం, పరిశుభ్రత, సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పించడమే ఆరోగ్య పాఠశాల కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. కేవలం విద్యకే పరిమితం కాకుండా, విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యంతో, మంచి అలవాట్లతో ఎదిగేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, మానసిక ఆరోగ్యం, మాదకద్రవ్యాల నివారణ, వ్యాధుల నివారణ, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలపై వారపు కార్యచరణ రూపొందించి, రోజుకో అంశంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని పేర్కొన్నారు. అలాగే రోడ్డు భద్రత నియమాలపై విద్యార్థులు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని అన్నారు. విద్యార్థి దశ నుంచే రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండడం ద్వారా ప్రమాద రహిత జిల్లాగా ఆదిలాబాద్‌ను తీర్చిదిద్దేందుకు ప్రతి




పోస్టర్లను విడుదల చేస్తున్న ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా

ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అంతకుముందు పలువురు విద్యార్థులు ఆరోగ్య పాఠశాల, రోడ్డు భద్రత అంశాలపై ఉపన్యాసాలు, నాటికలు ప్రదర్శించి ఆకట్టుకున్నారు. అనంతరం స్టూడెంట్ ఛాంపియన్లకు కలెక్టర్ ప్రశంస పత్రాలు, టీషర్టులు అందజేశారు. అలాగే ఇటీవల కరీంనగర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి 'చెకుముకి సైన్స్ సంబరాల్లు కార్యక్రమంలో ప్రతిభ చూపిన జడ్పీహెచ్ఎస్ పిప్పర్ వాడ విద్యార్థులకు కలెక్టర్ ప్రశంస పత్రాలు అందజేసి అభినందించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, ఆరోగ్య పాఠశాల కోఆర్డినేటర్లు అజయ్, తిరుపతి, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, రవాణా, విద్యా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన ప్యానెల్ బృందం సభ్యులు

**కాగజ్‌నగర్ రూరల్, జనవరి 6, ప్రభాతవార్త :**



కాగజ్‌నగర్ మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బలగల, కోయవాగు ప్రాథమి పాఠశాలలలో మంగళవారం విద్యాశాఖ రూపొందించిన మార్గదర్శకాల ప్రకారం ప్యానల్ తనిఖీ బృందం సభ్యులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బృందం సభ్యులు కొర్వేత నారాయణ, సయ్యద్ ఫిజిల్ అహ్మద్, దగాం ప్రశాంత్ కుమార్ పాఠశాలలను సందర్శించి విద్యా బోధన పద్ధతులను, విద్యార్థుల ప్రగతిని పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలకు అవసరమైన భౌతిక వసతులు త్రాగు నీరు, మరుగు దొడ్లు, తరగతి గదులు, ప్రహరీ, మధ్యాహ్న భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. అన్ని అంశాల పై నివేదిక రూపొందించి జిల్లా విద్యాధికారికి అదిస్తామని వారు తెలిపారు.



మాక్ పార్లమెంట్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

## పాఠశాలలో మాక్ పార్లమెంట్

**పెంచికల్‌పేట్, జనవరి 06, ప్రభాతవార్త :**

విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, పార్లమెంటరీ విధానాలపై అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో జడ్పీహెచ్ఎస్ పెంచికల్ పేట్ పాఠశాలలో మంగళవారం మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సమావేశాలు ఎలా జరుగుతాయి, ప్రశ్నోత్తరాల సమయం జీరో అవర్ ప్రాధాన్యత, సభలో జరిగే వివిధ కార్యక్రమాలపై విద్యార్థులకు సవివరంగా తెలియజేశారు. పార్లమెంటు వాతావరణన్ని అనుకరిస్తూ విద్యార్థులు సభ్యులుగా పాల్గొని చర్చలు ప్రశ్నలు సమాధానాల కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు ఈశ్వర్ రావు సారథ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా, ప్రధానోపాధ్యాయురాలు విజయ నిర్మల మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ప్రజాస్వామంపై అవగహన కల్పించడంలో దోహదపడతాయాని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ

**నేరడిగొండ, జనవరి 6, ప్రభాతవార్త:**

నేరడిగొండ మండలం నారాయణ్‌పూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రూ.10 లక్షల వ్యయంతో మంజూరైన ప్రహరీ గోడ నిర్మాణానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యేకు గ్రామస్తులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని పేర్కొన్నారు. పిల్లలు చదువులో రాణించాల్సిన అవసరం ఉందని, వారి భవిష్యత్తు నిర్మాణానికి విద్య కీలకమని అన్నారు. విద్యాభివృద్ధి కోసం ఎల్లప్పుడూ పాటు పడతానని తెలిపారు. ఒక్క ఫోన్ కాల్ చేస్తే ప్రజల వద్దకే ప్రజాప్రతినిధి వస్తాడని, ప్రతీ పేద కుటుంబానికి ఇల్లు అందజేయడం తన బాధ్యతగా పేర్కొన్నారు.గ్రామానికి అడగకపోయినా రూ.1 కోటి 50 లక్షలతో బీటీ రోడ్డు మంజూరు చేయించామని, రూ.40 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో వేల సంఖ్యలో గురుకులాలు ఏర్పాటు చేసి గిరిజన విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోర లక్ష్మీ ఉష, ఉపసర్పంచ్ జాదవ్ అనూష బాయి, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, నానక్ సింగ్, జాదవ్ గణేష్, నాయకులు అనిల్ యాదవ్, ఎంపిడిఓ పచు సింగ్, గులాబ్, రాజు, నజీర్, పవన్, అశోక్, రాం, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు రమేష్, కృష్ణ, జీవన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

# మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం: ఆమ్ ఆద్మీ పార్టీ

**- జిల్లాలోని అన్ని వార్డుల్లోనూ పోటీ చేస్తాం - ఏఏపీ జిల్లా అధ్యక్షుడు నయీమ్ పాషా**

నస్పూర్, జనవరి 6, ప్రభాతవార్త

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఆమ్ ఆద్మీ పార్టీ (ఏఏపీ) కార్యక్షేత్రంలోకి దిగుతోందని ఆ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నయీమ్ పాషా అన్నారు. మంగళవారం నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అవినీతి నిర్మూలన ధ్యేయంగా పుట్టిన తమ పార్టీ, రానున్న ఎన్నికల్లో జిల్లాలోని అన్ని మున్సిపల్ డివిజన్‌లు, వార్డులలో అభ్యర్థులను బరిలోకి దించుతుందని స్పష్టం చేశారు. నిస్వార్థంగా ప్రజాసేవ చేయాలనే తపన ఉన్న అభ్యర్థులు పార్టీ తరపున పోటీ చేసేందుకు జిల్లా నాయకత్వాన్ని సంప్రదించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. గడిచిన కాలంలో జిల్లాలో ప్రజల పక్షాన నిలబడి తాము చేసిన అనేక పోరాటాలను నయీమ్ పాషా గుర్తు చేశారు. ముఖ్యంగా మంచిర్యాల జిల్లాలోని పాత కలెక్టరేట్ భవనాన్ని ఎస్సీ బాలికల హాస్టల్‌కు కేటాయించేలా చేయడంలో ఏఏపీ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడామని వివరించారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఆండాలమ్మ కాలనీలో ప్రజలకు ఇబ్బందిగా మారిన డంపింగ్ యార్డును అక్కడి నుండి తరలించేందుకు తాము ఏకంగా నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జీటీ)ను ఆశ్రయించినట్లు వెల్లడించారు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా జాయింట్ సెక్రెటరీ విజయ్ కాంత్, ఉపాధ్యక్షులు రాజేందర్, కోశాధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏఏపీ జిల్లా అధ్యక్షులు నయీమ్ పాషా


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు

## నో బ్యాగ్ డేపై వీడియో కాన్ఫరెన్స్

లక్ష్మణచాంద, జనవరి 6, ప్రభాతవార్త:

విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కొరకు ఏర్పాటు చేసిన సంవత్సరం మొత్తంలో 10 నో బ్యాగ్ డేను ప్రతి పాఠశాలలో నిర్వహించడానికి ఎలా ప్రణాళిక చేసుకోవాలో రాష్ట్ర విద్యాశాఖ, రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ, గి సాట్ విద్య, నిపుణ సంయుక్తంగా మంగళవారం నిర్వహించిన ప్రత్యక్ష ప్రసారంలో మండలంలోని పీచర ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రిసోర్స్ పర్సన్స్ చెప్పిన పది బ్యాగ్ లెస్ డేస్ గురించి శ్రద్ధగా విన్నారు. కావలసిన ప్రణాళికలను తయారు చేయడం, సమాజ భాగస్వామ్యాన్ని ఏ విధంగా ఉపయోగించుకోవాలి, విద్యార్థులకు స్వేచ్ఛ వాతావరణంలో వివిధ కార్యక్రమాలను ఏ విధంగా నిర్వహించాలని టీ సాట్ టీవీ ప్రత్యక్ష ప్రసారంలో భాగంగా వివిధ అంశాలను నేర్చుకోకున్నట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి ప్రసాద్, ఉపాధ్యాయులు దాసరి శంకర్, సునీత, విజయలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## చైనా మాంజాను నిషేదిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**- ఎఫ్ఎస్‌వో శ్రీనివాస్**

లక్ష్మణచాంద, జనవరి 6, ప్రభాతవార్త:

చైనా మంజను నిషేధించి పర్యావరణంను కాపాడుదామని పొంకల్ ఎఫ్ఎస్‌వో శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన పలు షాపులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఫ్ఎష్‌వో శ్రీనివాస్ మాట్లాడుతూ గాజుపొడితో పూత పూసిన నైలాన్, సింథటిక్ ఫైబర్‌తో తయారైన చైనీస్ మాంజా సహాయంతో గాలిపటాలు ఎగరవేయడం వలన మానవులకు తీవ్ర గాయాలు అవడమే కాకుండా పక్షులు, జంతువులు మరణిస్తున్నాయని దీనివలన పర్యావరణానికి తీవ్రమైన నష్టం వాటిల్లుతుందని. దీనిని మనదేశంలో నిషేదించారని తెలిపారు. దీనిని వాడడం కిరాణా దుకాణాలలో అమ్మడం శిక్షారమైన నేరమని, ఈ చైనీస్ మాంజా పాదాచారులకు, ఎగిరే పక్షులకు, జంతువులు, ద్విచక్ర వాహనాలపై వెళ్లి వారికి గొంతుకు తగలడం వలన మరి ముఖంకు తగలబడిన తీవ్ర గాయాలు, చనిపోవడం జరుగుతుందని అన్నారు. ఈ చైనీస్ మాంజా భూమి లోపలికి కుళ్ళిపోకుండా ఉండి భూ కాలుష్యాన్ని కలిగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌బిఓ రాజు, అంజయ్య, లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

సిరికొండ, జనవరి 06, ప్రభాతవార్త:

మాజీ సర్పంచ్ నర్మదా పెంటన్న తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది ఈ విషయాన్ని తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వారి నివాసనికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆమె మృతి పట్ల ఆయన తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. ఎమ్మెల్యే వెంటా మండల బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.


బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

## ప్రభుత్వ విద్యను బలోపేతం చేయండి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

సారంగాపూర్, జనవరి 06, ప్రభాతవార్త:

జిల్లాలో ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ పేద విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపాల్సిన బాధ్యత, ఉపాధ్యాయులపైనే ఉందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకాంక్షించారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టిఆర్టిఎఫ్) 2026 నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను ఆ సంఘ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం, విద్యార్థులకు అన్ని వసతులు కల్పించడానికి సిద్ధంగా ఉందని, ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. ప్రాథమిక స్థాయి నుండే పిల్లలలో ఆంగ్ల మాధ్యమ విద్యను ప్రోత్సహించాలనే సంకల్పంతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నెలకొల్పుతోందని, దానిద్వారా పిల్లలను నైపుణ్యం కలిగిన విద్యను పెంపొందించడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దర్శనం దేవేందర్, గడ్డం భూమన్న, రవి కిరణ్, తాళ్ల చిన్నయ్య, ఉమేష్ రావు, నర్సయ్య, దత్తు, సత్తయ్య, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.






విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అటవీ శాఖ అధికారులు

## చైనా మాంజను నివారిద్దాం ప్రాణాలను కాపాడుదాం

సారంగాపూర్, జనవరి 06, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం అటవీ శాఖ ఆధ్వర్యంలో "చైనా మాంజాను నివారిద్దాం కాటన్ దారంతో గాలిపటాలను ఎగురవేద్దాం" అను అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సంక్రాంతి పండుగ వేళ చైనా మాంజా వినియోగించి మానవులకు, పశుపక్షాదులకు, పర్యావరణానికి హాని కలిగించవద్దని దానివల్ల కలుగు పర్యవసనాలను, అటవీ, వన్యప్రాణి సంరక్షణ చట్టాలపై విద్యార్థులకు ఉప అటవీ క్షేత్రాధికారి మహమ్మద్ నజీర్‌ఖాన్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శంకర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, అధ్యాపకులు, సుజాత, వెన్నెల ఎఫ్‌బిఓలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందుల పంపిణీ

లక్ష్మణచాంద, జనవరి 6, ప్రభాతవార్త:

మండలంలోని కనకాపూర్‌లో నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. మంగళవారం కనకాపూర్ గ్రామంలోని గొర్రెలుకు, మేకలకు పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంఘం రాజ్యలక్ష్మి రాజు, ఉప సర్పంచ్ శ్రీనివాస్, పశు వైద్యుడు శ్రీనివాస్, సిబ్బంది తదితరాలు పాల్గొన్నారు.


సర్పంచ్‌ను సన్మానిస్తున్న అధ్యాపకులు

## సర్పంచును సన్మానించిన అధ్యాపకులు

సారంగాపూర్, జనవరి 06, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కోనేరు భూమన్న తమ కళాశాలకు మొదటిసారి రావడంతో స్వాగతించి అతనికి శాలువా కప్పి సన్మానించినారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శంకర్ అధ్యాపక బృందం, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లోజి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలో విజేతలై రావాలి

**- ఐటీడీఏ పి ఓ యువరాజ్ మర్మాట్**

ఉట్నూర్, జనవరి 6,ప్రభాతవార్త :

రాష్ట్రస్థాయి గిరిజన క్రీడాలో ఐటీడీఏ ఉట్నూర్ క్రీడాకారులు సత్తా చాటి విజేతలై తిరిగి రావాలని ఐటీడీఏ పి ఓ యువరాజ్ మర్మాట్ అన్నారు. మంగళవారం ఉట్నూర్ కే బి కాంప్లెక్స్ లో ఏటూరునాగారం లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొనేందుకు వెళ్తున్న క్రీడాకారుల బస్సు ల పూజలు చేసి, జండా ఊపి ప్రారంభించారు. పి ఓ మాట్లాడుతూ ఇటీవల కాలంలో గిరిజన క్రీడా పాఠశాల విద్యార్థులు జాతీయ స్టాయి లో పథకాలు సాధించడం అభినందనలు అన్ని అన్నారు. మీరు కూడా జాతీయ స్థాయి లో రాణించాలన్నారు. ఈ డి డి జాదవ్ అంబాజీ, జిల్లా క్రీడాల అధికారి పార్థి సారథి, ఏ టీ డి ఓ సదానంద తదితరులు పాల్గొన్నారు.



## సంక్రాంతికి ఊరెళ్తున్నారా...

# పోలీసులకు సమాచారమివ్వండి

**ఆసిఫాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:**

సంక్రాంతి పండుగ సందర్భంగా సొంత ఊర్లకు వెళ్లే జిల్లా వాసులు తప్పనిసరిగా సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు కానీ బీట్ పోలీస్ అధికారికి సమాచారం అందించాలని ఎస్పీ నితికా పంత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పండుగ సెలవుల్లో ఇళ్లకు తాళాలు వేసి ఎక్కువ రోజులు బయటికెళ్లే వారికి పలు సూచనలు చేశారు. పండుగ సమయంలో చాలా మంది కుటుంబ సమేతంగా ఊర్లకు వెళ్తారని, ఇదే అవకాశంగా భావించి దొంగలు చోరీలకు పాల్పడే ప్రమాదం ఉందని తెలిపారు. ముందుగానే పోలీసులకు సమాచారం ఇస్తే పెట్రోలింగ్‌లో భాగంగా సిబ్బంది ఆయా ఇళ్లపై ప్రత్యేక నిఘా ఉంచుతారని వివరించారు. ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేటప్పుడు నగదు, బంగారం తదితర విలువైన వస్తువులను ఇంట్లో ఉంచకూడదని ప్రజలకు సూచించారు. వాటిని బ్యాంకు లాకర్లలో గాని ఇతర సురక్షిత ప్రాంతాల్లో భద్రపరచుకోవడం ఉత్తమమని సూచించారు. ఈ చిన్నపాటి జాగ్రత్తలు పాటిస్తే చోరీలను నివారించి పండుగను ప్రశాంతంగా జరుపుకోవచ్చని పేర్కొన్నారు.నేరాలను ముందుగానే నివారించడంలో ప్రజల సహకారం పోలీసులకు ఎంతో అవసరమని, పండుగ సీజన్‌లో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల భద్రతకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్ 100కు ఫోన్ చేయాలని ఎస్పీ సూచించారు.





మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న సర్పంచ్ డిగాంబర్

## మెనూ ప్రకారం భోజనం అందించాలి

**నార్నూర్, జనవరి 6, ప్రభాతవార్త:**

మండలం కొత్తపల్లి(హెచ్) పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను సర్పంచ్ చౌహన్ డిగాంబర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారమే విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బడి పిల్లలకు మెరుగైన వసతులు, సౌకర్యాలు కల్పించేలా చూడాలని పాఠశాల సిబ్బందిని ఆదేశించారు.



బిఆర్‌ఎస్ నాయకులు చేస్తున్న ధర్నాను అడ్డుకుంటున్న పోలీసులు

## రంగు మారిన సోయలు కొనుగోలు చేయాలి

**ఇచ్చోడ, జనవరి 6, ప్రభాతవార్త:**

రంగు మారిన సోయలు కొనుగోలు చేయాలని బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణ రెడ్డి అన్నారు. మంగళవారం బిఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణ రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలో వాతావరణ మార్పులు, అకాల వర్షాల వల్ల రైతులు పండించిన సోయలు రంగు మారాయి, రంగు మారిన సోయలను చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చెయ్యాలని డిమాండ్ చేశారు. అనంతరం బిఆర్‌ఎస్ పార్టీ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ మాజీ ఎంపీటీసీ గాడ్గే సుభాష్, పాండురంగ్, రాజేశ్వర్ రెడ్డి, సర్పంచ్ రాథోడ్ రమేష్, నర్వాడే రమేష్, సర్పంచ్ నర్వాటే ఈశ్వర్, ఉపసర్పంచ్ శిరీష్ రెడ్డి, ప్రవీణ్, సర్పంచ్ ప్రవీణ్,సర్పంచ్ అజిత్, సాబీర్, గణేష్, ప్రవీన్, నియాజ్, మండల బిఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బెజ్జాల గ్రామంలో మహిళా భవన్ నిర్మాణానికి స్థల పరిశీలన

**జైపూర్, జనవరి 06, ప్రభాతవార్త**

బెజ్జల గ్రామంలో మహిళ భవన్ నిర్మించటకు మంగళవారం స్థలాన్ని పరిశీలించారు. ఆహార ధాన్యాల నిల్వ, జీవనోపాధి కార్యకలాపాలకు మరో రెండు, మొత్తం మూడు భవనాల కొరకు గ్రామంలో మండల అధికారుల ఆధ్వర్యంలో స్థలాలను పరిశీలించారు. గ్రామంలోని ప్రభుత్వ స్థలం సర్వే నం.352లో 6 గుంటల స్థలాన్ని పరిశీలించారు.మహిళ భవనం, జీవనోపాధి కార్యకలాపాల కొరకు 2 గుంటలు, ధాన్యం నిలువ గోదాం కొరకు 4 గుంటల స్థలాన్ని కేటాయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేముల స్రవంతి, ఉప సర్పంచ్, పంచాయితి సెక్రటరి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



## బీసీ సంక్షేమం కోసం కాంగ్రెస్ పాటుపడుతోంది

**ఆసిఫాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:**

బీసీ సంక్షేమం కోసం కాంగ్రెస్ పాటుపడుతోందని కుమురంభీమ్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలిని బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్‌నాథ్ రమేష్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం వివిధ సంఘాల నాయకులు హాజరై డీసీసీ అధ్యక్షురాలిని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు మాట్లాడుతూ బీసీ వర్గాల సంక్షేమం, కార్మికులు, రైతులు, పేదల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పాటుపడుతుందని తెలిపారు. అన్ని సంఘాల ప్రతినిధులు కలిసి పనిచేస్తేనే సమాజంలో సమానత్వం, అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్, మాలి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగోశే శంకర్ పటేల్, ఆర్‌ఎంపీ వైద్యుల సంఘం మండల కార్యదర్శి కమ్మల వెంకన్నతో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు.



డీసీసీ అధ్యక్షురాలోని సంన్మానిస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

## వ్యక్తి ఆత్మహత్య

**నార్నూర్ జనవరి 06, ప్రభాతవార్త:**

మండలంలోని చోర్‌గావ్ గ్రామానికి చెందిన బట్వాడే నందు(56)సోమవారం రాత్రి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. మానసిక స్థితి సరిగా లేకపోవడంతో పొలం పనులకు వెళ్తానని వెళ్లి ఊరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై అఖిల్, కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



ఉపాధ్యాయులు మసలొద్దీన్‌ను సన్మానిస్తున్న నాయకులు

## పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

**నార్నూర్, జనవరి 06, ప్రభాతవార్త:**

మండలంలోని ముక్తపూర్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న మసలొద్దీన్ పదవి విరమణ పొందిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నార్నూర్ సర్పంచ్ బాణోత్ కావేరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాలువతో సన్మానించి అభినందనలు తెలిపారు. విరమణ పొందడం ఉద్యోగ జీవితంలో భాగమని అన్నారు. శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సుఖ శాంతులతో జీవించాలని అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహమ్మద్ ఖురేసి, సర్పంచ్ జాదవ్ పరమేశ్వర్, ఎంఈవో, సర్పంచుల సంఘం మాజీ మండల అధ్యక్షులు రూప్‌దేవ్, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు హన్మంత్ రావ్, సయ్యద్ ఖాసీం, సర్పంచులు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

### - జిల్లా రవాణా అధికారి గోపినాథ్

**లక్షెట్టిపేట, జనవరి 06, ప్రభాతవార్త:**

రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా రహదారి భద్రతా నిబంధనలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా రవాణా అధికారి గోపీనాథ్ తెలిపారు. మంగళవారం ఉత్సవాలలో భాగంగా లక్షెట్టిపేట మండల కేంద్రంలోని ట్రినిటీ ఉన్నత పాఠశాలలో ఎంవిఐలు సిహెచ్ రంజిత్ కుమార్, ఏ. కిషోర్ చంద్రారెడ్డిల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా అధికారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి, మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపకూడదని, రహదారులపై నియంత్రిత వేగంతో మాత్రమే వాహనాలను నడపాలని తెలిపారు. 18 సంవత్సరాల వయసు నిండి అర్హత కలిగిన వారు లైసెన్స్ పొందాలని, వాహనాలకు సంబంధించిన అన్ని ధృవపత్రాలను కలిగి ఉండాలని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు రోడ్డుపై నడిచేటప్పుడు, బస్సులలో, ఆటోలలో ప్రయాణించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించారు. రహదారి భద్రత మాస ఉత్సవాలలో భాగంగా పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాల బస్సుల ధ్రువపత్రాలు, స్థితిగతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డోన్ డామినిక్, ప్రిన్సిపాల్ జోసెఫ్, సంబంధిత అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





యువతకు వాలీబాల్ కిట్ పంపిణీ చేసిన ఎస్సై

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలి

**వేమనపల్లి, జనవరి 06, ప్రభాతవార్త**

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించడం ద్వారా ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని నీల్వాయి ఎస్సై జగదీశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. ముల్కలపేట గ్రామ యువకులకు ఆయన వాలీబాల్ క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో రోడ్డు భద్రతా కమిటీని ఏర్పాటు చేయడంతో పాటు, వివిధ సామాజికాంశాలపై యువతకు, గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. భారతీయ నూతన న్యాయ చట్టాలు, రవాణా నిబంధనల పట్ల ప్రతి ఒక్కరూ కనీస అవగాహన కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా ప్రస్తుత కాలంలో యువత మొబైల్ ఫోన్లలో జూదం వంటి గేమింగ్ యాప్ లకు ఆకర్షితులకులోనూ కావద్దని, అటువంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాగాళ్ళ పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులకు తమ బ్యాంకు ఖాతా వివరాలు, ఇతర వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వెల్లడించవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఒడిల కళ్యాణి సుధాకర్, ఉప సర్పంచ్ బోర్కుటి నరేష్ గ్రామస్థులు, యువకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



కవన కోకిల జాదవ్ బంకట్ లాల్‌కి సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

## కవన కోకిల జాదవ్ బంకట్ లాల్‌కి ఘన సత్కారం

**నార్నూర్, జనవరి 6, ప్రభాతవార్త:**

ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆంధ్రప్రదేశ్ ఆధర్వంలో మూడవ ప్రపంచ తెలుగు మహాసభలుకు గౌరవ ఆహ్వానాన్ని అందుకొని శ్రీ సత్యసాయి స్పిరిచువల్ సిటీ, సాయి బొమ్మిడాల నగర్, గుంటూరు అమరావతిలో నిర్వహించిన తెలుగు మహాసభలలో శ్రీ జాషువా, కరుణశ్రీ వేదికపై తెలుగు తల్లికి సహస్ర కవితా నీరాజనం కవి సమ్మేళనంలో పాల్గొని తెలుగు కీర్తిని దశదిశలా వ్యాపించేలా తన కవితగానంతో ప్రత్యేక స్థానాన్ని దక్కించుకున్న సందర్భంగా ఆయన కృషికి అభినందిస్తూ నార్నూర్ మండల కేంద్రంలోని తడిహాడపూర్ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న కవనకోకిల బంకట్‌లాల్‌కి పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాథోడ్ బలిరామ్ మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా మరుమూల ప్రాంతం నుండి ఆంధ్రప్రదేశ్లో నిర్వహించిన ఆంధ్ర సార్వత్రిక పరిషత్ గౌరవ ఆహ్వానాన్ని పొంది కార్యక్రమంలో పాల్గొని దేశ విదేశాల కవులతో అభినందనలు పొందడం గొప్ప విషయమని ఆయన చేస్తున్న కృషి పట్ల ఆయనకు ఇంత మంచి అవకాశం దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పవర్ బలిరామ్, అక్కిపల్లి నగోరవ్, రాథోడ్ శ్రీనివాస్, కుమార తనజీ, పవార్ విజయ్, జాధవ్ దీప్ సింగ్, ఎస్ఆర్పి జాధవ్ రాజేష్ బాబు, టిపిటి సంజీవ్, సిఆర్‌టి వసంత, కంప్యూటర్ ఐసిటి మిలింద్ కాంబ్లే, బోధినేత్ర సిబ్బందులు ఏఎన్ఎం శ్రీలత, సురేష్‌లు వున్నారు.

## నూతన సిమెంట్ విద్యుత్ స్తంభాల ఏర్పాటు

**లక్ష్మణచాంద, జనవరి 6, ప్రభాతవార్త:**

మండలంలోని వడ్యాల్ గ్రామాభివృద్ధిలో భాగంగా మంగళవారం గ్రామంలోని పురాతన ఇనుప విద్యుత్ స్తంభాల మార్పు చేస్తూ, నాలుగు విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. ఈ పర్యవేక్షణలో భాగంగా గ్రామ సర్పంచ్ పసుపుల నరేష్, మండల ఏఈ మహేష్, లైన్ మెన్ రవితేజ, వారి సిబ్బంది ఉన్నారు.

### కార్మికులకు బేషరతుగా

# రూ. 25 లక్షల గ్రాట్యూటీ చెల్లించాలి

**డీఏ నిబంధనతో కార్మికులకు తీరని అన్యాయం - ఐఎన్‌టీయూసీ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్ రావు**

**నస్పూర్, జనవరి 6, ప్రభాతవార్త**



బొగ్గు గని అధికారుల తరహాలోనే గని కార్మికులకు కూడా ఎలాంటి షరతులు లేకుండా రూ. 25 లక్షల గ్రాట్యూటీని వర్తింపజేయాలని ఐఎన్‌టీయూసీ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్ రావు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, కేంద్ర ప్రభుత్వం మరియు కోల్ ఇండియా యాజమాన్యం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రాట్యూటీ సీలింగ్‌ను డీఏతో లింక్ చేయడం వల్ల వేలాది మంది కార్మికులు ఈ ప్రయోజనాన్ని కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం.. రూ. 25 లక్షల గ్రాట్యూటీ వర్తించాలంటే కనీసం 50 శాతం డీఏ ఉండాలనే నిబంధనను కోల్ ఇండియా విధించింది. అయితే, జెఎన్ సీ డబ్ల్యు ఏఎ పరిధిలోని కార్మికులకు ఐదు ఏళ్ల వేతన ఒప్పంద కాలంలో ప్రస్తుతం కేవలం 23.1 శాతం మాత్రమే డీఏ ఉందని శంకర్ రావు వివరించారు. దీనివల్ల సాధారణ కార్మికులకు పెంచిన గ్రాట్యూటీ ప్రయోజనం అందడం లేదని మండిపడ్డారు. బొగ్గు గని అధికారులకు 10 ఏళ్ల పే రివిజన్ విధానం ఉండటం వల్ల గడిచిన 9 ఏళ్లలో వారి డీఏ 51.3 శాతానికి చేరుకుందని, ఫలితంగా వారికి ఈ నెల నుండి డిసెంబర్ 2026 వరకు రూ. 25 లక్షల గ్రాట్యూటీ వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఒకే సంస్థలో పనిచేస్తున్న అధికారులకు ఒక నిబంధన, కార్మికులకు మరో నిబంధన ఉండటం వివక్షేనని ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే డీఏతో లింక్ పెట్టి కార్మికులకు ఆర్థిక లాభం చేకూరకుండా చేస్తోందని ఐఎన్‌టీయూసీ విమర్శించింది. కార్మికుల హక్కుల సాధన కోసం ఐఎన్‌టీయూసీ జాతీయ స్థాయిలో పోరాటం చేస్తోందని, తక్షణమే ఈ షరతును తొలగించి కార్మికులందరికీ రూ. 25 లక్షల గ్రాట్యూటీని బేషరతుగా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

## కాకతీయ టెక్నో పాఠశాలను సీజ్ చేయాలి

**- జాతీయ విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, చేరాల వంశీ**

**బెల్లంపల్లి, జనవరి 06, ప్రభాతవార్త**

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కాకతీయ టెక్నో పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్‌కు జాతీయ విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేరాల వంశీ ఫిర్యాదు చేయటం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా చేరాల వంశీ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోని మందమర్రి మండలంలో ప్రభుత్వ నిబంధలనుకు విరుద్ధంగా కాకతీయ టెక్నో పేరుతో ఒక్క పాఠశాల ఏర్పాటు చేసి అమాయకులైన తల్లితండ్రులకు మాయమాటలు చెపుతూ విద్యార్థులను అడ్మిషన్లు చేస్తున్నారని, పాఠశాల యాజమాన్యాలు కనీస మౌలిక వసతులు లేకున్నా ఉన్నట్లు చూపించి ఓపి పరిమిషన్లు తీసుకున్నారని, పాఠశాలలో పిల్లలు ఆడుకోడానికి కనీసం గ్రౌండ్ కూడా లేని దుస్థితి ఉందని, కూర్చొని విద్యాబుద్ధులు నేర్చుకోడానికి సరైన తరగతి గదులు కూడా లేవని, ఏదైనా జరగరానిది జరిగితే దాని నివారించడానికి అగ్నిమాపక యంత్రాలు కూడా లేవని, ఇలా చెప్పుకుంటూ పోతే మరెన్నో సమస్యలు పాఠశాలలో ఉన్న కూడా విద్యా శాఖ అధికారులు ఓపి పరిమిషన్ ఇవ్వడం వెనుక మత్లబు ఏంటి అని అన్నారు. మెయిన్ రోడ్డును అనుకొని ఉండటం వల్ల ఎన్నో ఇబ్బందులు వచ్చే అవకాశం ఉందని అన్నారు. వారు ఏర్పాటు చేసిన భవనం పాఠశాలకు పనిచేయని భవనంలో నిర్మించారని అన్నారు. ఇంత జరుగుతున్నా అధికారుల మోనం వెనుక ఉన్న ఉద్దేశం ఏమిటో అర్థం కావటం లేదని, వెంటనే కలెక్టర్ కుమార్ దీపక్ స్పందించి కాకతీయ టెక్నో పేరుతో వెలసిన పాఠశాలను సీజ్ చేసి, యాజమాన్యంపై చర్యలు తీసుకొని ఇలాంటి ఘటనలు మరల పునరావృతం కాకుండా చూడగలరని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయటం జరిగిందని అన్నారు.





ఆర్డీవోకి వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

## ముసాయిదా ఓటర్ లిస్టు తప్పుడు తడక

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్**

**మంచిర్యాల, జనవరి 6,ప్రభాతవార్త**

ఈనెల ప్రచురించిన మంచిర్యాల కార్పొరేషన్ మరియు జిల్లాలోని మున్సిపాలిటీల ముసాయిదా ఓటర్ లిస్టు తప్పులతడకగా తయారు చేశారని బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆరోపించారు. ఈ మేరకు అవకతవకలను సరిచేయాలని కోరుతూ ఈరోజు జిల్లా ఎన్నికల అధికారి మంచిర్యాల ఆర్డీవోకి వినతిపత్రం అందజేశారు. ఇంతవరకు మంచిర్యాల కార్పొరేషన్‌లో డివిజన్లో రూట్ మ్యాప్ ఇవ్వలేదని ఒక్కో డివిజన్లో డివిజన్‌కు సంబంధం లేని అనేక ఓట్లు ప్రచురితమయ్యాయని డివిజన్ బౌండరీకి సంబంధం లేకుండా ఇతర ప్రాంతాల్లో ఓటు ముసాయిదాలో గత చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు .ఏ ఒక్క డివిజన్లో, వార్డులలో బిఎల్వోలు సరైన రీతిలో విధులు నిర్వహించకపోవడంతో ఈ పరిస్థితి దాపురించిందని మరికొద్ది ప్రాంతాల్లో అధికార పార్టీ నాయకులతో కుమ్మక్కై వారికి అనుకూలంగా ముసాయిదా తయారు చేశారని ఆయన అన్నారు. మంచిర్యాల కార్పొరేషన్ లో ఇప్పటివరకు భారతీయ జనతా పార్టీకి ముత్యా ఓటర్ లిస్టు కార్డు ఇవ్వలేదని పలుసార్లు సంప్రదించగా కేవలం సాఫ్ట్ మాత్రమే అందించి ఎన్నికల అధికారి చేతులు దులుపుకున్నారని ఇది ఎంపిక వరకు సమంజసం అని అన్నారు రాజకీయ పార్టీలకు ముసాయిదా ఓటర్ లిస్ట్ ఇచ్చే బాధ్యత మీకు లేదా అని ఆయన ప్రశ్నించారు అవసరమైతే కొంత సమయం పెంచైన ఓటర్ లిస్టులో ఉన్న అవకాతవకలను సరి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, సీనియర్ నాయకులు బెల్లంకొండ మురళి, కాసెట్టి నాగేశ్వరరావు, మంత్రి రామయ్య, గర్మిళ్ల జోన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలి

**- సిఐ సంతోష్ కుమార్**

**బెజ్జూర్,జనవరి 6, ప్రభాతవార్త:**

బెజ్జూర్ మండల కేంద్రంలో మంగళవారం సిఐ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు,అధికారులు రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా హెల్మెట్లు ధరించి బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం బస్టాండ్ ఏరియాలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని,ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాన్ని నడపాలని సిఐ సంతోష్ కుమార్ తెలిపారు.రోడ్డు ప్రమాదంలో కుటుంబ పెద్ద మరణిస్తే ఒక వ్యక్తి మరణించినట్లు కాదని కుటుంబం మొత్తానికి బాధపడాల్సి వస్తుందని అన్నారు.కావున రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు ఆర్సి,డ్రైవింగ్ లైసెన్స్,ఇన్సూరెన్స్ పత్రాలు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని సూచించారు.ఇన్సూరెన్స్ ఉన్న వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబానికి సంబంధిత ఇన్సూరెన్స్ కంపెనీ పరిహారం చెల్లిస్తుందని అన్నారు.మద్యం సేవించి,మొబైల్ మాట్లాడుతూ,అతివేగంగా వాహనాలు నడపకూడదని తద్వారా ప్రమాదాలకు ఆస్కారం ఉంటుందని కావున వేగం కన్నా ప్రాణం మిన్న అని తహసిల్దార్ రామ్మోహన్ రావు సూచించారు.హెల్మెట్ దరిద్దాం ప్రాణాలను కాపాడుకుందాం అని ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ నినాదం చేయించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న సిఐ



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు అధికారులు

# ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధానధ్యేయం...

**- రూరల్ సిఐ కుమార కుమార స్వామి - పెంచికల్‌పేట్‌లో పోలీసుల బైక్ ర్యాలీ**

**పెంచికల్ పేట్, జనవరి 6, ప్రభాతవార్త :**

రోడ్డు భద్రత నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని కాఘజ్ నగర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమార స్వామి పేర్కొన్నారు. పెంచికల్ పేట్ పోలీసుల ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి మండలంలోని విధులగుండా ప్రధాన చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని స్థానిక కస్తూరిబా బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారి కవిత జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ కుమార స్వామి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదల నివారణలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో కీలకమని అన్నారు. హెల్మెంట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. నిరక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలందరూ రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ముఖ్యంగా యువత మద్యం సేవించి వాహనాలు నడపకూడదాని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజల భద్రత, రక్షణే పోలీస్ శాఖ ప్రధాన ధ్యేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్కపల్లి సర్పంచ్ భక్తు రాంచందర్, నాయకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



బైక్ ర్యాలీలో పోలీసులు

# అభివృద్ధి పనులను తనిఖీ చేసిన డాక్టర్ సాంబశివరావు

**లింగాపూర్, జనవరి 6, ప్రభాతవార్త :**

లింగాపూర్ మండలంలో జాములదరా, వంకమది గ్రామాలను సందర్శించి ప్రధానమంత్రి కృషి సంచాయి యోజన 2.0 పథకంలో చేపట్టిన అభివృద్ధి పనుల పర్యవేక్షణ లో భాగంగా ఈ రోజు డాక్టర్ సాంబశివరావు,అసిస్టెంట్ ప్రొఫెసర్ పనులను తనిఖీ చేయడం జరిగింది, ప్రధానమంత్రి కృషి సంచర యోజన పథకం ద్వారా రైతులకు అందించిన వ్యవసాయ పనిముట్లు, సెర్ప్ ఇందిరా మహిళ శక్తి క్రింద ఇచ్చిన వివిధ రకాల వ్యాపార యూనిట్ల కు సంబంధించిన పనులను పరిశీలించడం జరిగింది. ఈ సమావేశంలో డాక్టర్ సాంబశివ అసిస్టెంట్ ప్రొఫెసర్ మాట్లాడుతూ మన గ్రామీణ ప్రాంత ప్రజలు వ్యవసాయంతో పాటు చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థిక అవసరాలు తీరుస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. మన వాటర్ షెడ్ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతంలో నీటిని నిలువ చేసి భూగర్భ జలలు పెంచాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో ప్రధానమంత్రి కృషి సంచర యోజన ప్రాజెక్ట్ ఆఫీసర్ కె. ఆంజనేయులు, గ్రామ సర్పంచ్ జూగనాక గంగాదేవి రమేష్, ఉప సర్పంచ్ సిడాం విలాస్ వార్డ్ మెంబెర్స్, జుగునక రాము వాటర్ షెడ్ కమిటీ మెంబెర్స్,టెక్నికల్ ఆఫీసర్ షేక్ హైమద్, అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్, సూర్యకాంత్ సీసీలు, మీనా స్వర్ణ ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్,పంచాయతీ కార్యదర్శి పాపయ్య, గ్రామస్తులు, మహిళ సంఘాల సభ్యులు. వివోఏ లు జుగునక జ్యోతిరామ్, తదితరులు హాజరు కావడం జరిగింది.



మహిళా సంఘల సభ్యులతో మాట్లాడుతున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సాంబశివ

# ఆత్మీయ సన్మానం



**బెల్లంపల్లి, జనవరి 06, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ నూతన సభ్యునిగా నియామకమైన చిలుక రాజనర్సు ను బెల్లంపల్లి తిలక్ వాకర్స్ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చిలుక రాజనర్సు మాట్లాడుతు నాకు ఈ సన్మానం చేసిన తిలక్ వాకర్స్ సభ్యులందరికీ పేరు పేరున నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి నియోజక వర్గంలో బెల్లంపల్లి పట్టణనికి చెందిన నాకు నేను చేసిన సామాజిక ఉద్యమాలు మరియు సమాజ సేవలను గుర్తించి నన్ను ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా నియమించడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా ఎస్సీ,ఎస్టీల మీద దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాలు, భూ సమస్యలు లాంటి అన్ని విషయాలపై సమగ్రంగా పారదర్శకంగా విచారించి చేసి ఇట్టి విషయాలను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకునివెళ్లి సత్వరమే పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని, అలాగే ఈ నియామకం నా బాధ్యతను మరింత పెంచిందని నా ఈ బాధ్యతని మరింత బాధ్యతగా నిర్వర్తించి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీకే వన్నె తెచ్చాలా పని చేసి, మీ అదరాభిమానాన్ని పొందుతానని అన్నారు. ఈ కార్యక్రమంలోతిలక్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగు రామన్న, ఉపాధ్యక్షుడు లక్ష్మన్ చారి, కోశాధికారి నాగేష్, రత్నం రాజన్న, గేల్లి జయరాం యాదవ్, కజ్జం రమేష్, వెంకట రాజం, ఏనుగు నరేష్ తదితరులు పాల్గొన్నారు.